# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ మంగళవారం, 01 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 239 పేజీలు 09 వెల : 6/-


## కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా

# లిక్కి వెంకటరెడ్డి నియామకం



**టైమ్స్ ఆఫ్ వార్త - ఇబ్రహీంపట్నం :**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా లిక్కి వెంకటరెడ్డిని నియమిస్తూ అఖిల భారత కాంగ్రెస్ సేవదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి నియామక పత్రాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ అందజేయడం జరిగింది. రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లి గ్రామానికి చెందిన లిక్కి వెంకటరెడ్డి కాంగ్రెస్ సేవా దళ్ విభాగంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా పనిచేసి కాంగ్రెస్ సేవాదళ్ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విస్తరింప జేశారు. కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ కాంగ్రెస్‌కి తాను చేసిన సేవలు గుర్తించి రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా లిక్కీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. బీజేపీ పాలనలో భారతదేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని గత పది ఏళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుందన్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడి పైన ఉందని ప్రజలకు తెలియజేసినందుకు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ప్రజలను చైతన్యం చేస్తానన్నారు. కాంగ్రెస్‌కి నేను చేసిన సేవలు గుర్తించి నన్ను రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్‌కి, తనపై నమ్మకం తొ ఈ నియామకానికి తోడ్పాటును అందించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు ముదిరెడ్డి కోదండ రెడ్డి, మల్ రెడ్డి రామ్ రెడ్డి, చల్ల నరసింహ్మా రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షులు మిద్దెల జితేందర్, యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కాంగ్రెస్ సేవదళ్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మస్కు నర్సింహాకు కృతజ్ఞతలు తెలియజేశారు.